# వైజాగ్ మార్కెట్‌లోకి మోర్ సొంత ఉత్పత్తులు

విశాఖపట్నం, మేజర్‌న్యూస్: ఆదిత్యా బిర్లా రిటైల్ లిమిటెడ్ విభాగమైన మోర్ సూపర్‌మార్కెట్స్ తమ సొంత ఉత్పత్తులను రంగంలోకి దింపుతోంది. దేశవ్యాప్తంగా ఏడాదిన్నర కాలంగా సొంత ఉత్పత్తులను వివిధ సూపర్ మార్కెట్ల ద్వారా విక్రయానికి ఉంచి మంచి స్పందనను అందుకున్న మోర్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తొలిసారిగా తన ఉత్పాదనలను మార్కెట్లో ప్రవేశపెట్టింది. శుక్రవారం నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆదిత్యా బిర్లా రిటైల్ లిమిటెడ్ సిఇఓ థామస్ వర్గేసే మోర్ ప్రైవేట్ లేబిల్ ఉత్పాదనలను లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తమ రిటైల్ వ్యూహంలో భాగంగా, రానున్న నాలుగైదు ఏళ్లలో మొత్తం వ్యాపారంలో ముప్పయి నుంచి నలభై శాతం వాటాను ప్రైవేటు లేబుల్స్ ద్వారా పొందాలన్నది ఉద్దేశ్యంగా వివరించారు. మోర్ తన సొంత లేబుళ్ల కింద ఉత్పత్తి చేసిన వాటిలో అన్ని రకాలైన సామగ్రి ఉందని చెప్పారు. అవసరాలకు తగినట్లుగా కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన ధరలతో ఎంచుకునే అవకాశాన్ని మోర్ కల్పిస్తోందని ఆయన తెలియచేశారు. మోర్ సూపర్ మార్కెట్లలో వివిధ కేటగిరీలలో లభ్యమయ్యే వాటిలో స్టేపుల్స్, కాఫీ, బిస్కట్స్, సిరప్‌లు, ఇన్‌స్టంట్ ఫుడ్, నమ్‌కిన్, పచ్చళ్లు, షాంపూలు, సబ్బులు, డిటర్జెంట్‌లు, హ్యాండ్‌వాష్, టూత్‌పేస్టు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, మాయిశ్చరైజర్లు, షేవింగ్ క్రీములు, లోషన్లు, క్రిమి సంహారక మందులు, ఎయిర్ రూమ్ ఫ్రెషనర్స్ వంటివి ఉన్నాయని చెప్పారు. నాణ్యత, ఉన్నత ప్రమాణాలు, సరసమైన ధర మోర్ సొంత ఉత్పత్తుల ప్రత్యేకతగా ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మోర్ సూపర్ మార్కెట్లు దేశవ్యాప్తంగా 660 స్టోర్లను కలిగి ఉన్నాయని, వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 150 ఉంటే, ఒక్క వైజాగ్‌లోనే 30 వరకూ ఉన్నాయని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ఆంధ్రప్ర దేశ్ నిర్వహణ ఇన్చార్జి శశి గుమ్మ, సంస్థ ప్రతినిధి ఉమ తెర్లాజా కూడా పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఇఓ థామస్ వర్గేస్